851) ముఖారి / శ్రీరంజని

ప॥ ఇటునిను తెలియగ ఎంతటివారము । తటుకన నాసల తగులుటగాక ॥

చ॥ నానామూర్తులు నగధర నీరూపు । యే నెలవుల నిన్నెటువలె దలచుట ।
పూని నీ భావము పొందుగా జెప్పగా । వీనులు చల్లగా వినుటే గాక ॥

చ॥ పెక్కునామములు బిరుదు లనంతము- । లెక్కడ కొలదిగ నెన్నని పొగడుట ।
యిక్కువ సేసుక యిందులో నొకటి । పక్కన నొకమరి పలుకుట గాక ॥

చ॥ వేవేలు గలవు నీ విహారభూములు । యే విధమున ఎందెందని తిరుగుట ।

***********************************************************************************************



***********************************************************************************************

శ్రీవేంకటేశా నీ శృంగారమెల్లను । సేవించి ముదమున చెలగుటగాక ॥